## జీవిత వీణ

ఆరోజు కుసుమకు ఎంతో ఆనందంగా వుంది "అక్కయ్య, ఊరు వెళ్ళాలి అన్న తన కోరిక ఇన్నాళ్ళకు తీరుతుంది ఈ శెలవుల్లో అక్కయ్య పిల్లలతో ఎంచక్కా సరదాగా గడిపేయవచ్చు" ఇలా ఏవేవో తీయని ఊహలలో తేలిపోతోంది కుసుమ మనస్సు. తమ్ముడితో షాపింగుకు వెళ్ళి చంటి పాపాయికి గౌను, పెద్ద పాపకి బొమ్మలు, బాబు॥ ముగ్గురికీ ఏవేవో ఆటవస్తువులు తీసుకోని ఇంటికి వచ్చింది బియ్యపురవ్వ, చక్కెర యింకా ఏవేవో సంచుల్లో పోస్తోంది జానకమ్మ. "ఇవన్నీ ఎందుకమ్మా !" అంది డ్రెస్సు మార్చుకుంటూ కుసుమ "అక్కయ్యగారి ఊరికి తీసుకు వెళ్ళటానికి అంది జానకి. "ఇవన్నీ నేను మాత్రం తీసుకు వెళ్ళను" అంటూ మిఠాయి డబ్బా ఒక్కటే తన బేగ్‌లో పెట్టేసుకుంది. "అలా అంటే ఎలా అమ్మా ! నలుగురు పిల్లలున్నచోటు ప్రతీ వస్తువు అవసరం ఉంటుంది. ఎలాగు నువ్వు అక్కయ్య ఊరు వెళుతున్నావు కాదా !" అంది జానకి "యిన్ని సామాన్లతో ప్రయాణం అంటే నాకు చిరాకు. నేనేం తీసుకు వెళ్ళను" అంది కుసుమ. ఆ రాత్రంతా ఎప్పుడు తెల్లవారి పోతుందా, అక్కయ్యనూ, పిల్లలనూ, చూస్తాను, అన్న ఆరాటంతోనే గడిపింది. తెల్లవారగానే ముఖం కడుక్కోని, కాఫీ, టిఫిన్, ముగించి స్టేషన్‌కు బయలుదేరింది. ఆయిదారు గంటల ప్రయాణం తరువాత కుసుమ హైదరాబాదు చేరుకుంది. తనని యింటికి తీసుకు వెళ్ళడానికి బావ స్టేషనుకు వచ్చేడు. కుసుమ యింటికి వెళ్ళ

డానికి బావ స్టేషనుకు వచ్చేడు కుసుమ వెళ్లే సరికి అక్కయ్య వీధిలోనే ఎదురయ్యింది. "ఎన్నాళ్ళకు చూసానే కుసుమా !" అంటూ ఆప్యాయంగా కుసుమ చుట్టూ చెయ్యివేసి లోపలికి తీసుకువెళ్ళింది తను తెచ్చిన మిఠాయి' ఆట సామానులు పిల్లలందరికీ యిచ్చింది. అక్కయ్యా ! చంటి పాప ఏది ?" అంటూ వంటింట్లోకి నడిచి ది మీనా-క్షమ్మ చంటి పాపయికి పాలు పడుతూ ఉంది "బాగున్నారా! అత్తయ్యగారూ !" నవ్వుతూ పలకరించింది కుసుమ. బాగానే ఉన్నానమ్మా ! ప్రయాణం బాగా జరిగిందా ? పాలసీసా ప్రక్కన పెట్టేస్తూ అంది మీనాక్షి "బాగానే జరిగింది అత్తయ్యా!" అంటూ, అత్తయ్య ఒడిలో వున్న పాపాయిని ఏత్తుకొని గదిలోనికి వెళ్ళిపోయింది కుసుమ. తను ఊహించి నట్టుగా, పాపయి, ముద్దుగా బొద్దుగా ఆరోగ్యంగా లేదు. "పాపయి ఇలా ఉందేం అక్కయ్యా ?" తను తెచ్చిన కొత్త గౌను పాపాయికి తొడుగుతూ అడిగింది, కుసుమ. ఏమిటో ! కుసుమా ! దానిదెప్పుడూ ఏదో ఒక అనారోగ్యమే" అంది రమ. "అమ్మాయి ! ఒడ్డించేసాను" అంది మీనాక్షమ్మ. చాలా రాత్రివరకు అత్తయ్యతో ఏవేవో కబుర్లు చెప్పి నిద్ర పోయింది కుసుమ. పిల్లల ఏడుపులూ, గోల మరునాడు కుసుమను మేలుకొలిపాయి. ఏమిటీ గొడవ అనుకుంటూ, పెరటిలోనికి వెళ్ళింది. బాబులు ముగ్గురూ స్నానాల గదిలో తగవులాడు కుంటున్నారు, రమా విసుగ్గా పిల్లల్ని కొప్పడు తోంది "ఏమిటే అక్కయ్యా !" అంది కుసుమ "ప్రొద్దున లెస్తేసరి. ఏదో ఒక గొడవ చిరాగ్గా అంది రమ వాళ్ళ తగవు తీర్చి అందరికి స్నానాలు చేయించి స్కూలికి పంపించింది

కుసుమ. "ఏమిటక్కయ్యా? యింత చిన్న విషయానికి వాళ్ళని కొప్పడ్డ మెందుకూ" కాఫీ త్రాగుతూ అంది కుసుమ "ప్రతి చిన్న విషయానికి విసుక్కోవడం, మీ అక్కయ్యకు బాగా అలవాటై పోయింది" అన్నాడు మోహన్. "నన్ను అనటమే కాని, మీరు చిరాకు పడని దెప్పుడూ" అంది రమ ఇద్దరూ ఎదో మాటా మాటా అనుకున్నారు. ఎప్పుడూ అన్యోన్యంగా ఉండే, అక్కయ్య బావా ఇలా అశాంతిగా ఉండటానికి కారణం ఎమిటో అనుకుంది కుసుమ. తాను ఏంతో సరదాగా శెలవులు గడపాలని అక్కయ్య ఊరికి వచ్చింది. కాని ఆ అప్రాశాంతా వాతావరణంలో రోజొక యుగంలా! అనిపించ సాగింది. కుసుమను చూడవలసిన ప్రదేశలకు తీసుకొని వెళ్ళాలనుకుంటే పిల్లలందరితో ప్రయాణం రమాకు చాల కష్టంగా వుండేది. మోహనైనా, ఆదివారమో, లేక ఏదో ఒక శెలవురోజునో, కుసుమకు చూడవలసిన స్థలం ఏదైన చూపించాలంటే ఏడాక్టరు దగ్గరకో పిల్లల ఆనారోగ్యం విషయంలో వెళ్ళ వలసివచ్చేది. ఇరవై రోజుల్లో సాలార్ జంగ్ మ్యూజియం, చార్మినార్ మాత్రమే చూడగలిగింది. క్షణం, క్షణం ఆ యింట్లో జరిగే సంఘటనలకు కుసుమ మనస్సు విరిగిపోయింది. పిల్లలకు క్రమశిక్షణలేదు అక్కా, బావా వాళ్ళకి ఏ విషయం లోనూ శ్రద్ధచూపించ లేకపోతున్నారు. ఏమిటో ! సంసార జీవితంలోనే, మాధుర్యం లేదేమో! అనిపించింది కుసుమకు. "కుసుమా ! నీకు ఉత్తరం వచ్చిందమ్మా!" కుసుమకు ఓ కవరు అందించింది రమ. కవరు విప్పి పుత్తరం చదవ సాగింది. "ప్రియమైన కుసుమకు నీ స్నేహితురాలు సునంద. నువ్వు వ్రాసిన వుత్తరం

అందింది. సెలవులన్నీ హైదరాబాదులోనే గడిపేస్తావా ఏం ? పదిరోజులైనా ఉండాలా ! మా ఊరురా. కాలేజీలు తెరిచేస్తే పుస్తకాల పురుగువు. నువ్వు ఊడిపడతావా ! నిన్ను చూచి చాల రోజులైంది. మా పాపన్ని నువ్వు చూడనేలేదు. మరి యీ వుత్తరం చూడగానే బయలుదేరి తప్పక వస్తావు కదూ ! ఇక ఉంటా మరి, నీ నెచ్చెలి సునంద". ఉత్తరం చదివిన కుసుమకు, సునందా వూరు వెళ్ళాలని పించింది. అక్కయ్య, బావకు చెప్పి కాకినాడ బయలుదేరింది. కుసుమ వెళ్ళిపోతుంటే అక్కా, బావ ఎంతో బాధపడ్డారు. "ఇంత పెద్ద నగరంలో నీకు ఏమీ చూపించలేక పోయాం కుసుమా !" బాధగా అన్నాడు మోహన్. "సగం ఇంటి పని నీచేత చేయించాను ఇన్నాళ్లకు వచ్చిన నీకు ఏమీ ఇవ్వలేక పోతున్నాను కన్నీళ్ళు నింపుకుంటూ అంది రమ. అలా బాధ పడతావేం అక్కయ్యా నువ్వే ఒకసారి రా అమ్మా నాన్న గారు చంటిపాపను చూడలేదుగా అంది కుసుమ. కుసుమ సునంద యింటికి వెళ్లేసరికి బయట రెండు సంవత్సరాల పాపను సైకిలు మీద కూర్చోబెట్టి పని పిల్ల ఆడిస్తుంది. సునందఉందా ! అడిగింది కుసుమ ఉన్నారు లోపలకి రండి అంటూ పాపని ఎత్తుకుని లోపలికి నడిచింది సీతాలు. గది వైపు రెండు అడుగులు వేసి అలాగే నిలబడి పోయింది కుసుమ సునంద ఎంత అదృష్టవంతురాలో హాయిగా సంగీత సాధన చేస్తుంది అనుకుంది. సునంద వీణావాద్యం ఒక పది నిమిషాలు అలాగేవిని చప్పట్లు కొట్టింది కుసుమ. కుసుమను చూస్తూనే అరే నీవు వచ్చి ఎంతసేపు అయింది. వీణ పక్కనే పెట్టేసి కుసుమ దగ్గరకు వచ్చింది సునంద. వీణ

చాలబాగా వాయించావు సునందా అలా వింటూ వుండి పోవాలని పించిందే అంది కుసుమ నీ పొగడ్తలకేం గాని వంటి ట్లోకి నడు కాఫీ తాగ్రిగుదాం కుసుమ చేయిపట్టుకుని వంటి ట్లోకి నడిచింది సునంద. ఎక్కడి సామాను అక్కడ చక్కగా అమర్చిఉన్న సునంద ఇల్లు చూడముచ్చటగా అనిపించింది. కుసుమకు సరేకాని హైదరాబాదులో ఏం చూసావేంటి కాఫీ టిఫిన్ కుసుమకు అందిస్తూఅంది సునంద అబ్బే ఏం చూడలేదు అక్కయ్యకూ పిల్లలతోనే రోజంతా సరిపోయేది. అంది కుసుమ మా పాపాయిని నువ్వు యింకా చూడలేదు కదూ అంటూ ఉయ్యాలలో ఆడుకుంటున్న పాపాయిని కుసుమ ఒడిలో పెట్టింది సునంద. బోసి నవ్వులు ఒలక పోస్తూ కుసుమ ఒడిలో ఆడుకుంటూంది పాపాయి. పాపాయి ఎంత అందంగా ఆరోగ్యంగా వుంది అనుకుంది కుసుమ చంటి పాపలు అంటె ఇంత ముచ్చటగా వుండాలి అంది. అమ్మా బిస్కట్టులు ఇయ్యవు అంటూ సునందనను చుట్టేసుకుంది రెండేళ్ల శశి. పాపను ఎత్తుకొని అలమరలో నున్న బిస్కట్లు ఇచ్చి నువ్వు సీతాలు ఆడుకోండి అంది సునంద పరిగెత్తి వాకిట్లోకి వెళ్ళిపోయింది శశి. కేరింతలు కొడుతూ ఆడుకొంటున్న పాపాయి పాలబుగ్గలు ముద్దు పెట్టుకుంది సునంద. అబ్బా పిల్లలతో వీణ ఎలా సాధన చేస్తున్నావే సునందా ఆశ్చర్యంగా అడిగింది కుసుమ. జీవితం అంతా మన చేతులలోనే వుంది కుసుమా, తీరికంటావా అదీ అంతే నవ్వేసింది సునంద. సునంద చదువుకునే రోజులలో కూడ సంగీతం అంటే ఎక్కువ శ్రద్ధ చూపించేది రేడియో ప్రోగ్రాములు ఇస్తాను అనేది పెళ్లైపోగానే ఈ వీణ

గుర్తుకురాదు అనేది కుసుమ. పెళ్లైన మూడేళ్లకే ఇద్దరు పిల్లల తల్లయిందంటె, ఇక వీణ ఏం వాయిస్తుంది అనుకుంది తను ఇంత శ్రద్ధగా ఎలా సాధన చేయగలుగుతుంది కుసుమ. నాలుగు రోజులు నాలుగు క్షణాలుగ గడచిపోయాయి. రోజు సాయంత్రం స్నేహితురాళ్ల యింటికో ఏదైనా సినీమాకో వెళ్లేవారు కాకినాడలో అభివృద్ధి చెందుతున్న పోర్టుఫిషింగ్ హార్బరు బుకింగ్ హోమ్ కెనాల్ అన్నీ చూచింది పిక్చరు ప్రోగ్రామ్ అయితే సునంద భర్త కూడా వచ్చేవాడు సునందా ఆనందుల దాంపత్యం వాళ్ల సంసారం చూస్తే ముచ్చటేసింది కుసుమకు. వీణ వాయించవే, సునందా మళ్లీ ఎన్నాళ్లకు కలుసుకుంటామో అంది కుసుమ వీణను చేతుల్లోకి తీసుకుంటు అయిందా అమ్మాయిగారు ? మనం చదువుకునే రోజుల్లో నీ పెళ్లైతే వీణేం సాధన చేస్తావు అనే దానివి దేనికైనా ఆశయం వుండాలిసుమా. త్వరలోనే రేడియో ప్రోగ్రాములు ఇవ్వాలి అనుకుంటున్నాను అంది. సునంద అప్పుడే మురిసిపోకు వీళ్లిద్దరికే తమ్ముడొస్తే మళ్లీ నీ సాధనమూలన పడుతుంది అని కుసుమ అనేసరికి సునంద గలగలా నవ్వేసింది. కొంచెం ఆగి ఏం చెప్పుమంటావు జీవిత వీణ మధుర మోహన రాగాలు పలికించు కోవటం మనచేతుల్లోనే వుంది. అర్థంచేసుకో అంది సునంద. సునంద చేతుల్లో వీణ మృదువుగా మోహనరాగం పలుకుతుంది. ఆనందంతో వింటున్న కుసుమ తన జీవిత వీణపై కూడా ఇలాగే మధుర రాగాలు సునందానందులుగా పలికించుకోవాలి అనుకుంటుంది కుసుమ.

---

ప్రసారం : ఆకాశవాణి హైదరాబాద్
13-10-77 1-30 P.M. గ్రామలక్ష్మి–మహిళల కార్యక్రమం